# రాధ

గంధం యాజ్ఞవల్క్యశర్మ

'వస్తా నన్నాయ్' రైలెక్కుతూ రాధ సెలవుతీసికొంది భాస్కరం దగ్గర.

"మంచిదమ్మా...నీ ఆరోగ్యం మాత్రం బాగా చూచుకో" రాత్రితిప్పిరాత్రి కొద్దిగా జ్వరం వస్తోందని చెప్పిన రాధను హెచ్చరించాడు భాస్కరం. రాధ సూట్ కేసు బర్తుమీదపెట్టి ఓమూలగా ఒదిగి కూర్చుంది. ఇంకా తెల్లవారుజామున అయిదన్నా కాలేదు......భాస్కరం రాధకు కాఫీ తెప్పించి తనూ త్రాగాక, కదలాడక్కడ నుంచి, తనింక వెళతానన్నట్టు.

"ఇదిగో అన్నాయ్!..." రాధ పిలిచింది.

భాస్కరం వెనక్కు తిరిగి 'ఏం కావాలమ్మ' అన్నాడు ఆప్యాయంగా.

"మరేం లేదు...మమ్మల్ని మరచిపోకండి" అంది. రాధ కంఠం రుద్ధమైంది.

భాస్కరం నేత్రాలు చెమ్మగిల్లాయి. అలా అచైతన్యంగా వుండిపోయాడు కొద్దిసేపు. రాధంటే యెందుకో ఆ అత్యక్తాను భూతి; రాధను వదలిపోవటమంటే బాధ వేసింది! ఈవాత్సల్యం తన కెక్కడిదో...

"అదేమిటి రాధమ్మా?"...లేని నవ్వును తెచ్చి పెట్టుకొంటూ అన్నాడు భాస్కరం.

"కొద్దిరోజులుగా మీరెంత బాధపడ్డదీ నాకు తెలుసు...అనవసరంగా మీరు బాధపడ్డారు...నన్ను గూర్చి."

రాధమాటలు మధ్యలో ఆపివేశాడు భాస్కరం..."రాధా మంచిగా బ్రతకాలన్నా యెన్నో విపరీత శక్తులను యెదుర్కోవాలని నీవేగా చెప్పావు?"

రాధ శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది, కొద్దిసేపలా. రైలు కూతవేసి కదిలింది.

"సెలవ్ అన్నయ్యా..." అంటూ రెండు చేతులతోనూ నమస్కరించింది రాధ.

రైలు కనిపిస్తూన్నంత వరకు చేతినూపుతూ వుండిపోయాడు భాస్కరం.

రాధ వెళ్లిపోయింది.

అయిదురోజులుగా రాధను లోకం గేలిచేస్తున్నా తనసహాయుడుగా వుండిపోవాల్సి వచ్చింది. భాస్కరం మనస్సులో యెందుకో గబగబమంది. తన అత్యంత ఆప్తబంధువు తన్ను వీడి పోతూన్నట్టు.

భాస్కరానికి చెల్లాయిలు లేరు— అన్నతమ్ముడు...అమ్మ నాన్నలు... ఏనాడో దూరమయ్యారు...నా అన్న వాళ్ళకు దూరమైన దుర్భరజీవితం భాస్కరానిది.

రాధ "అన్నయ్యా" అంటే భాస్కరం ఎంతటి మధుర వేదన ననుభవించాడు? జీవితములో చెల్లాయి లోటు తీర్చింది రాధ; భాస్కరం కనుకోవలనుండి కన్నీటికణాలు రాలినయ్. తన గడచిన 27 సంవత్సరాల జీవితంలో తెలియని సత్యాలను రాధ తనకు బోధించి జీవితమంటే కేవలం బ్రతకటమే కాదు అని చూపించింది రాధ.

* * *

భాస్కరం యూనివర్సిటీ కాలేజిలో లెక్చరరు. విద్యావంతుడు....సంస్కారంగల యువకుడు...కాలేజిలో మంచివ్యక్తిగాను, లెక్చరరుగాను పేరు గడించుకొన్నాడు.

సంవత్సరం ఆరంభంలో ఏదో జబ్బు చేయటంతో సెలవుపెటి విశ్రాంతి తీసికొన్నట్టు అవుతుందని స్వగ్రామం పాలెం చేరాడు.

"నీ పొలం విషయాలు, అవ్వీ యివ్వీ చూచుకొన్నట్టు అవుతుంది. కొంత విశ్రాంతి తీసుకోవచ్చు. ఎలాగూ ఈ సంవత్సరాంతములో ఢిల్లీలో యేదో రిసెర్చికి వెళ్లాలను కొంటున్నావాయె, సెలవు మరో మూడు నెలలు పొడిగించరాదుట్రా" అన్నారు భాస్కరం మేనమామ పురుషోత్తంగారు.

అవుననిపించింది భాస్కరానికి. సెలవు పొడిగించాడు.

పాలెం వచ్చిన క్రొత్తలో భాస్కరానికి యింటో కూర్చొని పుస్తకాలు చదువుకోవటంతోనే సరిపోయ్యేది. చిన్ననాటిమిత్రులు, ఆ వూళ్ళో చిన్నచిన్న చదువులు చదివిన మరికొందరు, భాస్కరాన్ని కాలక్షేపానికి రమ్మంటూ ఆహ్వానించినా, భాస్కరం అదోలా ఫీలయి వెళ్ళేవాడు కాదు యిల్లు కదలి. కాని క్రమంగా ఇంట్లో కూర్చుని పుస్తకాలు చదువుకోవటం విసుగనిపించాక, కొద్ది కొద్దిగా నలుగురుచేరే ప్రాంతాలకు కాకపోయినా, వొంటరితనాన్ని మేస్తూ అలా కాలువగట్టుమీదకు, పొలాలకేసి వెళ్లటం అలవాటుచేసికొన్నాడు...

అందరూ అదేదో విచిత్రంగా చూచేవారు భాస్కరాన్ని.

"ఏరా భాస్కరం, నీవు బొత్తిగా నీ పాటివాళ్ళతో కలిసి మెలసి వుండవట... వూళ్ళో అందరూ అనుకొంటున్నారు" అన్నారు భాస్కరం మేనమామ పురుషోత్తంగారు ఓ రోజు.

"పోనీ అలా మా యింటికేసన్నా వస్తూ వుండు" అనికూడా అన్నారు.

పల్లెటూరి వాతావరణాన్ని గురించి చదివిన వాడేగాని భాస్కరం యేనాడు పల్లెటూరిలో వుండి యెరుగడు; పాపం వాళ్ళనుమాత్రం చిన్నపుచ్చట మెందుకు-?

అయినా వూరక కాలాన్ని వృథా పుచ్చటంకంటె తనలాంటి చదువు సంస్కారం గల యువకుడు పల్లెల వికాసానికి కొద్దో గొప్పో యెందుకు పాటుపడకూడదు అనిపించింది భాస్కరానికి.

ఆనాటినుండి నలుగురు కూడే ప్రదేశాలకు వెళ్లటం, క్రొత్తవారిని పరిచయంచేసుకోవటం చేస్తూవచ్చాడు...క్రమంగ భాస్కరం దినచర్యలో చాలా మార్పు వొచ్చింది. ప్రొద్దున్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని కాఫీ త్రాగి, ఏదో కొద్దిసేపు పుస్తకాలతో కాలక్షేపం చేయుటం. 9 గంటలు అయేసరికి వూరిలోకి బయలుదేరి పిచ్చాపాటి మాట్లాడి, చిన్నగా 12 గంటలకల్లా యిల్లుజేరటం— మళ్ళీ సాయంత్రం 4 గంటలకు అలా పొలాలకేసి వెళ్లటం అలవరుచుకున్నాడు.

ఈ కార్యక్రమంలో ఏదో మంచి సాధిద్దామనే భాస్కరం ఆశయం.

కొద్ది రోజులలోనే భాస్కరానికి విచిత్రంగా తోచింది అక్కడి వాతావరణం! ముఖ్యముగా మర్యాద, మట్టు తెలియని ప్రజలు. ఏదోపల్లెటూరుకిదా అని సరిపెట్టుకొన్నాడు.

...కాని యే వొక్కరిని పలుకరించినా, మంచిగా మాట్లాడడం కాని... అభ్యుదయాన్ని కాంక్షించటం గాని కన్పించదు— ప్రతివాడూ ఏదో అనవసర ప్రసంగం చేయటం; కుతంత్రాలు పన్నటం; ప్రక్కవాణ్ణి ద్వేషించటం యివే! భాస్కరానికి పల్లెటూరంటే తనలోవున్న భావాలు చెల్లాచెదరయ్యాయి. కాని ఈ లోపం ఎక్కడుందో వెతకాలనే పట్టుదల యెక్కువైంది; ఈ అజ్ఞానస్థితినే వికసింపచేయాలనే నిశ్చయం

ధృఢమైంది.

*    *    *

భాస్కరం అనుభవం అంటే యిదా అనుకొన్నాడు, తనీ రెండు నెలలోనూ, ఆర్జించిన అనుభవంతో! పల్లెల పురోగమనాన్ని హృదయపూర్వకంగా ఆశించిన భాస్కరం పునాది రాళ్ళు వేద్దామని విఫల ప్రయత్నం చేశాడు.

ప్రక్కవూరికి దారివేద్దామంటూ ఓ పథకాన్ని వేశాడు...కన్పించిన ప్రతివారికీ చెప్పిచూచాడు, "ఇది ప్రజలపని, ప్రజల సహకారం, కృషివుంటే తప్పక సఫలమౌతుందీ ప్రయత్నం-ప్రభుత్వమూ సహకరిస్తుంది అని చెప్పాడు భాస్కరం.

"కొందరు "అబ్బాయ్ నీకు అనుభవము చాలదు...ఇలాంటి కార్యాలు సాధించగలిగేది మనమేనా?" అన్నారు. మరి కొందరు "పిల్లకాకి—అనుభవ శూన్యుడు" అంటూ ఈసడించారు పరోక్షంగా. భాస్కరానికి ఆశ్చర్యం వేసింది. ఏవిధమైనకృషీ చేయకుండానే తీర్పిచ్చినందుకు.

మరో ప్రయత్నంగా వయోజనవిద్య—అంటూ ప్రారంభించాడు. మొదటిరోజు వయోజనులందరు వచ్చారు. భాస్కరం వారికి వయోజన విద్యాప్రయోజనాలను గూర్చి చెప్పాడు. ఉపన్యాసం అయ్యేసరికి కొందరు నిద్రపోయారు. మరికొందరు చుట్టలు కాల్చుకోవటంలో నిమగ్నమయ్యారు. మరునాటినుండి, వయోజన విద్యాప్రయత్నం అనే నినాదం, భాస్కరం మిగిలాడు—

భాస్కరం మరోసారి ఓడిపోయాడు-భాస్కరం గడించిన అనుభవంతో, ఓ నిర్ణయానికొచ్చాడు. ఈ పల్లెలలోని వయోజనులను మార్చటం తనవల్ల కానిపని. అందుకే తనదృష్టి నొకసారి యువకలోకంవైపు త్రిప్పాడు. ఏమైనా వారిలోనే మార్పు తీసికొనిరావచ్చు' అనుకొన్నాడు—

*    *    *

భాస్కరానికి సాంఘిక నాటకాలంటే చాల అభిమానం. అసలు కళాశాలలో కూడ తాను నాటకశాఖలో ఉత్సాహంగా పని చేసేవాడు కూడా.

తనో నాటకప్రదర్శనకు ప్రయత్నిస్తే అనిపించింది. అందుమూలంగా యువకులను ఆకర్షించవచ్చు. సాంఘిక పరిణామాలను ప్రజలకు బోధించనూవచ్చు.

భాస్కరం తనఅభిప్రాయాన్ని నలుగురు కుర్రవాళ్ళకు చెప్పిచూచాడు—'భేష్' అన్నారు అందరూ. భాస్కరానికి ఆనందం వేసింది, తనూ ఈ నాటికి తనప్రయత్నంలో కృతకృత్యుణ్ణి కాబోతున్నానుకదా·అని.

ఓ శుభముహూర్తాన, మంచి సాంఘిక సమస్యగల నాటకాన్ని తీసికొని పాత్రల




నిర్ణయం జరిపాడు......పాత్రనిర్ణయంలో కొద్దిగా భాస్కరం ఇరుకునబడ్డా, ఎలాగో సమర్థించుకొన్నాడు. చిక్కల్లా స్త్రీపాత్ర దగ్గరే...పాలెంలోని కుర్రవాళ్ళంతా బస్తీ నుండి స్త్రీపాత్రను తీసికొనిరమన్నారు. ఎందుకో భాస్కరానికి మొదట్లో ఇష్టంలేకపోయింది...కాని తప్పిందికాదు.

స్త్రీపాత్రను తీసికొనివచ్చే బాధ్యత భాస్కరంమీదనే పడ్డది.

బస్తీలో ప్రయత్నించాడు భాస్కరం.. ఒకరిద్దరు మిత్రులను కనుక్కొన్నాడు—'నీకి ఫీల్ యెందుకోయ్!' అంటూ తేల్చేశారు. భాస్కరానికి మనస్సు చివుక్కుమంది—అతికష్టంమీద, ఒకరిద్దరు పాత్రధారిణులను చూచాడు భాస్కరం.

ఆ అమ్మాయిలు అతివయ్యారంగా నాటక పరిభాషలో మాట్లాడారు. వాళ్లను వారి పరిసరాలను చూచాక భాస్కరానికి వాళ్లను బుక్ చేయటానికి మనస్కరించలేదు. చూడగా చూడగా....భాస్కరానికి అదంతా ఓ ప్రత్యేక ప్రపంచంగాతోచింది. పవిత్రమైన ఆకళామయ ప్రపంచం స్వార్థమానవుల ప్రభావంతో కలుషితమైపోతుందా అనిపించింది.

తిరిగి తిరిగి చివరకు భాస్కరం రాధను కలుసుకొన్నాడు.

రాధ గౌరవంగా, చక్కగా, స్వచ్ఛంగా మాట్లాడింది. ఆమె ఎంతో, నమ్రతతో కన్పించింది. రాధను చూచాక భాస్కరానికి తనకు రెండు మూడు రోజులుగా యేర్పడ్డ అభిప్రాయాలు కరిగిపోయినయ్. రాధ కుటుంబ సమేతంగా వుంటోంది.

"ఇదివరలో యెన్ని నాటకాలలో పాత్రలు ధరించావమ్మా?" అన్న భాస్కరానికి "పది నాటకాలలోనండి" అని రాధ బదులు చెప్పింది. భాస్కరానికి ఆశ్చర్యం

# ★ రాధ ★

చేసింది. ఎవరిని కదలించినా 60, 70 నాటకాలలో వేశామంటుంటే...రాధ '10' నాటకాలే అంటుంది.

"అనుభవించాలదు" అందామనుకొన్నాడు...కాని ఆమె పరిసరాలు, పరిస్థితులు భాస్కరాన్ని అలా అననివ్వలేకపోయాయి. భాస్కరం రాధకు పుస్తకం యిచ్చి, రిహార్సలుకు 5 రోజులు ముందుగా రావాలని చెప్పి వచ్చేశాడు.

భాస్కరం రాకను యెదురుచూస్తున్నారు పాలెంలోని నాటక సమాజపు వారంతా! భాస్కరం రావటంతో చెడుజన్ల ప్రశ్నలు కురిపించారు. ఎవరిని బుక్ చేశారు? బాగుంటుందా? ఎరుపా, నలుపా? వయస్సెంత? కులం యేమిటి? ఇలా ప్రశ్నించేసరికి భాస్కరానికి చిరాకేసింది; ఏ ఒక్కరూ సుహృద్భావాన్ని ప్రదర్శించి అలా ప్రశ్నించారు కాదని వాళ్ల సంకుచిత మనస్తత్వానికి అసహ్యం వేసింది. అప్పటికి వారికెలాగో సమాధానం చెప్పి పంపాడు.

భాస్కరం దర్శకత్వం క్రింద రిహార్సల్సు జరిగాయి. చెప్పినట్లు చేయటం మోటు కొందరికి. ఒక్కొక్కడు తనేదో సాధు పాత్ర ధరిస్తూ, మహా వికటంగాను, వికృతంగాను నవ్వుతానంటాడు; "ఏమండీ, అవచ్చే అమ్మాయి మీద చెయ్యి వేసి నటిస్తానంటాడు" మరో పాత్రధారి...తన పాత్రకూ స్త్రీపాత్రకు సంబంధం లేక పోయినా!

భాస్కరానికి లోకం పోకడ విచిత్రంగా చూపట్టింది. సమాజం స్త్రీకెంతటి నీచస్థానాన్ని కల్పిస్తుందో చూచి విచారపడాడు.

రాధను తీసికొనిరావటానికి భాస్కరం వెళ్ళాడు...,రాధతండ్రికి వొంట్లో కులాసాగా లేదు;

"ఇదిగో చూడండి భాస్కరంగారు. రాధను ఒంటరిగా పంపి యెరుగను...తప్పించదిగాదు. చిన్న పిల్ల...యేలా మా మర్యాద కాపాడతారో" అని రాధ తండ్రి భాస్కరం చేతులు పటుకొని మరీ మరీ చెప్పి అప్పగించాడు రాధను భాస్కరానికి.

"రాధ నా చెల్లాయి...మా యింట్లో వుంచుకొంటామనగా...నా భార్యతో వుంటుంది" అంటూ మాటయిచ్చి బయలుదేరాడు భాస్కరం రాధతో పాలానికి. కాని తీరా దారిలో అనుకొన్నాడు భాస్కరం తను తీసికొన్న బాధ్యత బహు కష్టమైందేనని. పాలెం చేరేపాటికి భాస్కరాన్ని రాధ అర్థం చేసికొంది—"అందుకే "అన్నాయ్" అని పిలవటం అలవాటు చేసికొంది.

* * *

పాలెంలో అడుగు పెడుతూండగానే గుంపులు గుంపులుగా ప్రజలు రాధ నదేదో ఆటవస్తువుగా చూడటానికి వచ్చారు. భాస్కరం విస్తుపోయాడు...రాధ యేమనుకొంటుందో! రాధ అందరికీ ఓ నమస్కారం చేసి భాస్కరం యింట్లోకి వెళ్ళిపోయింది.

"ఇదిగో శారదా...రాధ నెలా కనిపెట్టి వుంటావో జాగ్రత్త!...వాళ్ళనాన్న మరీ మరీ చెప్పారు" అన్నాడు భాస్కరం— "నాకు తెలియదుటండీ!" అంది శారద.

* * *

ఏ ప్రయత్నంలోనైతే తాను విజయాన్ని సాధించాననుకొన్నాడో ఆ ప్రయత్నంలోనే తా నోడిపోతున్నానా అనిపించింది భాస్కరానికి. తాను వోడిపోవటం లేదు. సమాజం వోడిపోతోంది. ఆ వోటమిని తన కంటగడుతోంది. లోకం పోకడలోని విలాసం బహు వింతగా తోచింది భాస్కరానికి.

తనవారిని పల్లెత్తుమాట నెవరైనా అంటే సహింపలేనివాడు, పరాయి స్త్రీని, ముఖ్యంగా కొద్దిగా స్వతంత్రంగా బ్రతికే స్త్రీని మహా లేలికగా మాటలాడటం ఓకళగా ఆరాధిస్తున్నారు వీరు. అంగుళం అంగుళానా స్వార్థంతో జీర్ణించుకొన్న ప్రపంచాన్ని చూచాక తనేదో తెలిసికొన్నాననుకొన్నాడు భాస్కరం...

నాటకంరోజు దగ్గర పడుతోన్నకొద్ది... రిహార్సల్సు యెక్కువ పెట్టాడు భాస్కరం. అప్పుడే కొందరు నోటితో నవ్వి, నొసలతో వెక్కిరించారు. కొందరు ప్రక్కకు వెళ్ళి పళ్ళికిలించారు.

"భాస్కరం సెలవుపెట్టి కాలాన్ని సరిగానే వినియోగిస్తున్నాడు," తన వ్యంగ్య




నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నీళ్లాక, నివృత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0

సి. వి. వి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.





నటోద్ధోరణిని బయటపెట్టారు కరణంగారు.

భాస్కరం తనను ఎవరో కొరడాతో చరిచినట్లు ఫీల్ అయ్యాడు.

"ఈ అమ్మాయీ, బాగానే గణిస్తోందిలా ఉంది" మరో బాణం వదిలారు పోష్టుమాష్టరుగారు! భాస్కరం కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి! పాపం రాధను వారలా అన్నందుకు...... ప్రక్కనే ఏదో చదువుకుంటూ యీ మాటలను రాధ విన్నది—భాస్కరం ఖిన్నుడయ్యాడు.

రాధముందు తామేదో పెద్ద కళాజీవుల మొనట్లు పిచ్చిగా వెర్రిగా నటించటం మొదలెట్టారు కొందరు. 'తాను చేసేదంతా నటనలో భాగమే ననుకొంటూ'—అలా కాదు యిలా అంటూ సరిదిద్దబోయిన భాస్కరం అది తనకుమించిన పని అని వెంటనే గ్రహించాడు.

పెద్దపాత్రధారి మొదలు—చిన్న పాత్రధారి వరకు అనవసరంగా, కల్పించుకొని రాధతో మాటాడటానికి ప్రయత్నించేవారే—రాధ ముక్తసరిగా జవాబిచ్చేది—భాస్కరంతో ఆప్యాయంగా మాట్లాడేది.

రచ్చబండమీద భాస్కరం—రాధ—అంటూ ప్రారంభమైన గుసగుసలు అర్ధరాత్రి వరకు అవిధి ఈవిధి పచార్లుచేసి ప్రభాత సమయానికి నీలాటిరేవుదగ్గర, కరణంగారి మంచినీళ్ళ బావి దగ్గర కాలక్షేపంచేసి, తెలతెల్లవారేసరికి వూరంతా వ్యాపించాయి! "రాధా భాస్కర ప్రణయం" అంటూ పోష్టుమాష్టరుగారు పాసు కట్టటం కూడ మరచిపోయి - కూనిరాగాలు తీశాడావాడు...

ఇవన్నీ భాస్కరానికి తెలియకపోలేదు—అయినా స్తబ్దుగా వూరుకొన్నాడు లోలోపలే బాధపడుతూ...రాధకు వినిపించేలా యెంతమందో మాటాడారు...పాపం రాధ యెంత బాధపడుతోందో!

వ్యక్తిస్వాతంత్ర్యం-విశాల హృదయత-సహృదయత-అన్నీ నినాదాలుగానే నిలచిపోయాయా అనిపించింది-

రాధ ఆవూరు చేరిన కొద్ది గంటలలోనే అరం చేసికొంది-ఆ ప్రజల మనస్తత్వం-కాని భాస్కరం ఆపాషాణ రేణువుల్లో-ఓ అణిముత్యం అని గ్రహించింది-రాధకు వీరి ప్రవర్తన క్రొత్తగా యేం లేదు...తను క్రొత్తల్లో నాటకాలు వేసేటప్పుడు ఇలాంటి వాతావరణం బాగ గలించి నా తనిప్పుడలవాటు పడిపోయింది...కాని భాస్కరం పడుతూన్న బాధకు మాత్రం విచారపడ్డది-భాస్కరంలోని నిర్మలత్వం...రాధను ముగ్ధురాలిని చేసివేసింది.

* * *

ఎలాగైతేనేం నాటకం అయిపోయింది. రాధ నటించింది. నిర్మలంగా...నిశ్చలంగా పాత్రలో లీనమై...ఆ ఔచిత్యం భాస్కరానికి తప్ప మరెవ్వరికీ అర్థం కాలేదు—

కొందరు తమ నటనలకు అద్భుతం, మహాద్భుతంలాంటి మారుపేర్లు తగిలించుకొని...మహావికృతంగా నటించారు – సభ్యతకు చాలదూరంగా పరుగెత్తారు. ఇదంతా ప్రేక్షకులు, ముఖ్యంగా రాధ చూడాలని వారి అభిలాష. తనేదో సాంఘిక ప్రజాచైతన్యాన్ని తీసికొద్దామనుకొన్న భాస్కరం ప్రయత్నం బూడిదపాలైన పన్నీరయింది. తానాశించింది వొక్కటి జరగలేదు; నాటకం నాశనమైంది-రాధను గౌరవంగా చూడలేకపోయారు వూరి ప్రజలు-భాస్కరం చెప్పరాని అవమానం పొందినట్లు ఆవేదనపడ్డాడు. సంకుచిత భావాలతోనూ, స్వార్థంతోనూ, సమాజం అసమావస్థకు దిగజారిపోతోంది.

రాధను ప్రక్కవూరి స్టేషన్‌కు రైలెక్కించటానికి, బండికట్టించి, నాటకం అయిపోగానే బయలుదేరాడు భాస్కరం.

రాధబండిలో కూర్చొంది. బండివెనకాలే నడుస్తోన్న భాస్కరం తలలో యెన్నో ఆలోచనలు దొర్లిపోతున్నాయ్.

మౌనంగా నడుస్తోన్న భాస్కరం తలపైకెత్తి "రాధమ్మా!" అన్నాడు...

రాధ భాస్కరం కేసి చూచింది. చీకటిగా వున్నా మనుషులు కన్పిస్తూనే వున్నారు.

"రాధా నీకు చాల అగౌరవం జరిగిందని నాకు తెలుసు...నన్ను క్షమించు" అన్నాడు భాస్కరం భారంగా.

రాధ నవ్వింది. "అదేమిటి అన్నాయ్! నాకేం అగౌరవం జరగలేదు. శారదక్కాయ్ యెంతో ఆదరించింది. నీ వెంతో అభిమానించావు...ఇక నాకు కావాలిసింది ఏముంది? ఇతరుల మాటంటావా అది లోకం పోకడ" అంది.

భాస్కరం మాట్లాడలేకపోయాడు.

"అది కాదన్నాయ్...ఒక్క మాట చెపుతా విను...నీకన్నా తక్కువ విద్యావంతురాలినైనా ఈమార్గంలో అనుభవంగల దాన్ని నేనే...జీవిత లక్ష్యం వైపు ప్రయాణం చేసే మనం కొంత అభిమానాన్ని చంపుకోవాలి - యెన్నో విపరీతశక్తులను యెదుర్కోవాలి ... బాధపడాలి. నేనెందుకు కష్టపడాలి అనుకొంటే సమాధానం దొరకదు...జీవితం అంటే అనుభవమే" అని 18 యేళ్ళవయస్సులో వున్న రాధ చెపుతూంటే, అనుభవం మూర్తీభవించిన రాధ ముందు భాస్కరం చిన్నవాడై పోయాడు.. రాధ మాటాడుతున్న ప్రతిమాట యెంతో గంభీరంగా వుంది.

"అదికాదు రాధా ... నీలాంటి నిష్కల్మషుల నెందుకు యీ సమాజం, వినోదంగా చూస్తోంది —" భాస్కరం ప్రశ్నించాడు రాధను.

"అన్నాయ్! శిలలను కరగించే అమాయిక కోయిల ఏంచేసిందని...పలు కాకి మూకలు దాన్ని హింసిస్తున్నాయ్! అలాగే... మంచిని చెడు యెప్పుడూ జయించాలనే చూస్తూవుంటుంది ... వీటిని ప్రతిఘటించాలని విఫలప్రయత్నం చేసేకన్న ... మౌనంగా వూరుకొంటేనే యెక్కువ ప్రయోజనం చేకూరుతుందేమో?"

"ఏమైనా రాధమ్మ...మన మెంత పవిత్రంగా బతికినా ... యీ మారంలో ... మనలను పవిత్రంగా చూచేపాటి సహనం సంస్కారం హీనసమాజానికి లేవు" అన్నాడు.

రాధ మాట్లాడలేకపోయింది కొద్దిసేపు. ఆమె కనుకొలకులు చెమ్మగిల్లాయి. ఆ చీక

(49-వ పేజీ చూడండి)


## అమృతసంజీవిని మాత్రలు

గర్భిణులు ప్రసవించువరకు సేవించిన సుఖప్రసవము, ఆరోగ్యసంతానము కలుగును. వేవిళ్లు, నిస్త్రాణ, పాలిపోవుట నివారించి ఉత్సాహము, నరముల పటుత్వము కలుగజేయును. వెలకు రు 3.

## ఉదరాంతకి

చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు సమస్త అనాసలు నివారించును. అజీర్ణము, కడుపుబ్బరము, ముక్కుచు విరేచనముకుట నివారించి, బలము, రక్తవృద్ధి కలిగించును. వెలకు రు 2.

## బాలా జీర్ణవటి

3 సం॥లు దాటిన పిల్లలకు తరచు కలుగు అజీర్ణము, కడుపుబ్బరము, నీళ్ళ విరేచనములు తెల్లగా పాలిపోవుట, క్రముగా కృశించుట హరించి రక్తవృద్ధి, బలము కలిగించును. వెలకు రు 1.

## శతమూలికాది లేహ్యము

ఇది సుఖ మేహ వ్యాధులు, ఎరుపు, తెలుపుమచ్చలు, బగ్గెలుమాన్పి రక్తము వృద్ధిపరచి బలము, నరముల పటుత్వము కలిగించును. స్త్రీలఋతుబాధలు, అమిత నొప్పి నివారించి తప్పక సంతానము కలుగజేయును. లోహాభ్రకసింధూరముతో రు. 40 రు 18.

## శ్రీ భుజంగరావు వైద్యశాల,

తాళ్ళరేవు, తూర్పుగోదావరి.

నేర్వలేదు. ఇదివరకు ప్రెసిడెంట్లు చేసినవారున్నారు."

"అది కాదు."

"ఏదీకాదు గోపాలరావుగారూ! ప్రతీదానిమీదా పన్నే! ఓటు పన్నయ్యిందండి, ఆ ఓటడిగే వేసేవాడంట. మీ కుక్కడా కావలితే భాగం పెడ్తాం చెర్లోని చేపల్ని," అక్కడున్న పదిమంది ఘొల్లుమన్నారు.

చికాకుగా ఇంటికివచ్చాడు వేణుగోపాలరావు. వెంకట్రామయ్యగారు గలగల నవ్వుతూ "అర్థమయ్యింది. నీకు తెలియదు తిమ్మిని బొమ్మిని చేయకు. ఉన్నది ఉంచు. ఉన్నావా, లేవా? అనిపించుకో. దీనికి 'ప్లా' ఇంతే!"

వేణుగోపాలరావు మగతగా కుర్చీమీద కూలబడ్డాడు. రేడియో తిప్పాడు.

"మన దేశంలో ఎక్కువభాగం గ్రామాలు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఎక్కువ. గ్రామాల్లో, ఇంకా, మన ప్రాచీన నాగరికత ఉట్టిపడుతుంది. ప్రజలు శాంతి స్వభావులు. [illegible]. అడితప్పనివారు. నాయకుని మాట జవదాటరు...మన గ్రామాలు అన్న[illegible]..." గమ్మున వేణుగోపాలరావు లేచివెళ్ళి రేడియోని కసిగా కట్టేశాడు. "అంతా వట్టిది. పట్టుతెరలు" అనుకున్నాడు.

అప్పుడే వెంకట్రామయ్యగార్ని కలుసుకొని "నేను రాజీనామా ఇస్తున్నాను" అన్న వేణుగోపాలరావును చూసి వెంకట్రామయ్యగారు పెద్దపెట్టున నవ్వాడు "ఏడాది తిరక్కుండానే విసుగెత్తిందా! నీకు పడదు ఈ రంగం. వదిలెయ్యి. చూశావుగా. నీవు కీర్తికండూతివికావు. కీర్తికండూతికి పదవి ఎంతో విలువైంది. సరే అయితే-అలాగే చెయ్యి," అన్నారు.

మర్నాడుదయమే విషయం విన్న రఘుపతి, కొడుకునుచూసి సాదరంగా, చిరునవ్వునవ్వాడు. అందులో ఎంతో అర్థం ఉంది అని ఇప్పటికీ అనుకుంటాడు వేణుగోపాలరావు. ★

## రాధ

(23-వపేజీ తరువాయి)

టిలో భాస్కరానికవి కన్పించలేదు.

"అన్నాయ్...నాన్న పెద్దవాడయ్యారు. అమ్మలేదు...తమ్ముడు చిన్నవాడు; యింక నేనొక్కర్తెను. చదువుతున్న ఫిఫ్త్‌ఫారం వదిలిపెట్టి వాళ్లపోషణభారాన్ని తలమీద వేసికోవాల్సివచ్చింది. ఏంచేయను హైస్కూలులో టీచరుకొలువు దొరికింది — నలుగురు ఈ మార్గాన్ని హర్షించరని నాకు తెలుసు - అయినా నా జీవితలక్ష్యం నాన్నను పోషించటం-తమ్ముణ్ణి పైకి తీసికొని రావటం....అందుకే నాలుగుం వైపు బయలుదేరాను......ఎన్నో అవస్థలు పడ్డాను. నలుగురు నవ్వారు, ఆటవస్తువుగా వినోదంగా చూచారు...... నిగ్రహాన్ని ఆరాధిస్తూ జీవితాన్ని గడుపుకొంటున్నాను ....కాని నీలాంటివారు కొందరైనా గుర్తించారు......అదే చాలు" రాధ పాడిగా నవ్వింది. ఆ నవ్వులో దాగి వున్నాయి అగ్ని గోళాలు - వాడిపోయిన ఆ నవ్వులో కలసివుంది రాధమ్మ బ్రతుకు.

రాధ త్యాగధని...ఆమె మహదాశయం యెంతటి పవిత్రమైంది? ఎందుకో భాస్కరం మనస్సులో నమస్కరించాడు —రాధకు.

రైలుస్టేషన్ వచ్చింది. రాధ వెళ్ళిపోయింది.

* * *

రాధను రైలు ఎక్కించి వెనక్కు తిరిగాడు. ఏదో హృదయభారం భాస్కరాన్ని వేధించింది, రాధలాంటి అనాథ లెంతమంది యీ సమాజపు దురహంకారానికి నలిగిపోతున్నారో!

అనుభవాలనే అశ్రుకణాలు రాలిపోయాయి భాస్కరం నేత్రాలనుండి!

పాలెం చేరిన భాస్కరం పువ్వెత్తుగా తనపై లేచిన విమర్శనా గాలిదుమారానికి రాధనోసారి మనస్సులో తలచుకొని మౌనంగా వుండిపోయాడు.

'రాధ కులాసాగా వెళ్ళిందాండి' శారద అడిగింది.

రాధ—[illegible] లోకం అపస్వరాల సందిస్తూ వెకిలిగా వెక్కిరించి వేలెట్టి చూపెడుతూ తన్ను పరిహాస్యం చేస్తున్నా తన లక్ష్యం వైపే సాగిపోతున్న రాధ....భాస్కరానికి జీవితమంటే యిది అని చూపించింది.

రాధను తపర్థం చేసికొన్నాడు. రాధ తన్నర్థం చేసికొంది. రాధను అసలు యెవరెలా అపార్థం చేసికొన్నా శారద అర్థం చేసికొంది. భాస్కరానికదే తృప్తి.

సెలవు రద్దుచేసికొని భాస్కరం వెళ్ళిపోయాడు కళాశాలకు. ★

## వనితావాణి

(40-వ పేజీ తరువాయి)

యాక్షన్లు మొదలయినవి మచ్చుకైనా కనిపించవు.

శ్రీమతి లీలగారు అలంకరించుకున్నా ఫరవాలేదు అని రాశారు. వెక్కిరించి వేళాకోళాలుచేసే వారు అన్నిచోట్లా వున్నారు. కాకపోతే మన వైపులాగ విడ్డూరంగా చూడటం, వెంటబడి గోలచేయడం, కాకిమీద పిల్లిమీద పెట్టి మాటలు విసరటం చెయ్యకపోయినా మన వెనక ముసిముసి నవ్వులు, హేళనలు తప్పవు. మనముందు అనరు. అదొక్కటే నయం.

మిగతా వాటి సంగతెలావున్నా మన విద్యార్థినులు ఇక్కడి విద్యార్థినులను చూచి నేర్చుకోవలసినది ఎంతయినావున్నది. అట్లా నేర్చుకు ప్రవర్తించిననాడు మన నెవరూ వెంటనంటి గోలచేయరు. ★

—గాయత్రీదేవి, కలకత్తా]

మహాప్రఖ్యాత "ఏనుగు" మార్కు నెం 1 సాదా, సువాసన ముక్కుపొడికి ప్రతిచోట ఏజెంట్లు కావలెను వివరములకు: ఎం కె.అండ్ కంపెనీ(స్థాపితం: 1925) 55 ఏ వి అయ్యర్ వీధి, మదరాసు-1.

మా బిడ్డకు
చంటి పిల్లల జబ్బులు లేకుండా ఉన్నదా?

వాతముచేత కాళ్లు చేతులు కొట్టుకొనుట, పిత్తము, కడుపు ఉబ్బరము, నొప్పివంటివి ఏమీ లేవుకదా! పెరీరావారి గ్రైపెండ్ బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును. చంటి పిల్లల జబ్బులు లేకుండా మీ బిడ్డను దీర్ఘాయువుతో ఆరోగ్యవంతంగా చేయగలదని పరిశోధింపబడి కనుగొన్న నివారిణి.

Gripend
గ్రైపెండ్
బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును.



విల్‌ఫ్రెడ్ పెరీరా
ప్రైవేట్ లిమిటెడ్
ఔషధాల తయారీదారులు
మద్రాసు-7

భారత దేశమంతటా స్టాకిస్టులు కావలెను
WPZ-1 TG